నాగారంలో పర్యటించిన హైడ్రా అధికారులు

మేడ్చల్ కలెక్టరేట్, ఆగస్టు 28 : నాగారం మున్సిపాలిటీ రాజ్‌సుఖ్‌నగర్ కాలనీలో రోడ్డు కబ్జా చేశారని కాలనీ వాసులు హైడ్రా అధికారులకు ఫిర్యాదు చేయడంతో బుధవారం హైడ్రా అధికారులు కాలనీలో పర్యటించి వివరాలు సేకరించారు. నాగారం లోని రాంపల్లి ప్రధాన రోడ్డు నుంచి రాజ్‌సుఖ్‌నగర్ కాలనీకి 40 ఫీట్ల రోడ్డు ఉన్నదని, కొందరు కబ్జాదారులు ప్లాట్ నంబర్ వేసి రోడ్డును కబ్జా చేశారని కాలనీవాసులు అధికారులకు వివరించారు. ఫిర్యాదు చేసిన వారితో అధికారులు మాట్లాడి లేఅవుట్ పత్రాలు అందజేయాలని సూచించారు. ఈ నివేదికను హైడ్రా ఉన్నతాధికారులకు అందజేస్తామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో హైడ్రా అధికారులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, కాలనీ వాసులు పాల్గొన్నారు.

నేడు టీ హబ్‌లో ఇన్నోవేషన్ గాలా అవార్డ్స్-2024

సిటీబ్యూరో,ఆగస్టు 28 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్ కేంద్రంగా నిర్వహిస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అంతర్జాతీయ సదస్సుకు కౌంట్ డౌన్ ప్రారంభమైంది. దేశంలోనే మొట్ట మొదటి సారిగా ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌పై రెండు రోజుల పాటు దేశ, విదేశాలకు చెందిన టెక్నాలజీ నిపుణులతో పాటు ఔత్సాహిక ఏఐ స్టార్టప్ నిర్వాహకులతో రెండు రోజుల పాటు సదస్సు నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలోనే టీ హబ్, మ్యాథ్ లాబ్ ఆధ్వర్యంలో ఏఐ, ఎంఎల్ టెక్నాలజీలపై నిర్వహించిన ఇన్నోవేషన్ గాలా అవార్డ్స్ కార్యక్రమాన్ని గురువారం టీ హబ్‌లో నిర్వహించనున్నారు. ఇందులో 10 కేటగిరీల నుంచి 16 అవార్డులను అందించనున్నామని, ఎంపికైన స్టార్టప్‌లను సెప్టెంబర్ 5-6 తేదీల్లో జరిగే ఏఐ గ్లోబల్ సమ్మిట్‌లో ప్రదర్శించనున్నారని నిర్వాహకులు తెలిపారు.

కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయాలి

- 'గాంధీ'లో ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న బీసీ నాయకులు
- సంఘీభావం తెలిపిన ఆర్.కృష్ణయ్య

గాంధీ దవాఖాన వద్ద ఆర్.కృష్ణయ్య, బీసీ సంఘాల నాయకులు

బన్సీలాల్‌పేట్, ఆగస్టు 28 : కామారెడ్డి బీసీ డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలని రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమగ్ర బీసీ కులగణన చేపట్టాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం కోటా బీసీలకు కేటాయించిన తరువాతే ఎన్నికలు నిర్వహించాలని, కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయాలని హిందూ బీసీ మహాసభ అధ్యక్షుడు బత్తుల సిద్ధేశ్వర్ పటేల్, బీసీ ఆజాద్ యూత్ ఫెడరేషన్ అధ్యక్షుడు జక్కని సంజయ్ నాలుగు రోజులుగా ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. మంగళవారం వారిని పోలీసులు అరెస్టు చేసి గాంధీ దవాఖానకు తరలించారు. బుధవారం రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య, బీసీ సంఘాల నాయకులు శ్రీనివాస్ గౌడ్, రాజారాం యాదవ్, మాజీ ఐఏఎస్ చిరంజీవులు, సోషల్ జస్టిస్ పార్టీ అధ్యక్షుడు రాజు, ఇన్‌చార్జి కే.వెంకట్ గౌడ్, బీసీ ఆజాద్ సంఘ్ అధ్యక్షుడు డి.మహేశ్ గౌడ్, కార్యదర్శి విజయ్‌కుమార్, అఖిలేశ్ గౌడ్, అంబేద్కర్ ఆజాదీ సంఘం అధ్యక్షుడు నరహరి పరామర్శించి సంఘీభావం తెలిపారు. అనంతరం ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కామారెడ్డిలో జరిగిన బీసీ డిక్లరేషన్ సభలో రాహుల్ గాంధీ, రేవంత్‌రెడ్డి ప్రకటించిన విధంగా బీసీలకు 42 శాతం కోటా ఇవ్వాల న్నారు. ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న సిద్ధేశ్వర్ పటేల్, సంజయ్ నేత ఆరోగ్యం క్షీణిస్తున్నదని గాంధీ దవాఖాన వైద్యులు చెప్పారని, వారికి ఏమైనా జరిగితే దానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని హెచ్చరించారు.

250 గజాల స్థలం ఏమైంది?

ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి

ఖైరతాబాద్, ఆగస్టు 28 : సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణ ఉద్యమకారులందరికీ 250 గజాల స్థలం ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని అమలు చేయాలని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి డిమాండ్ చేశారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల సంఘం నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. చైర్మన్‌గా ఉపేందర్, అధ్యక్షుడిగా దాసర్ల శ్రీశైలం, రాష్ట్ర కన్వీనర్‌గా ఎండీ రహీమ్‌ను నియమించారు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో ఎందరో బలిదానాలు చేశారని, మరెందరో జైలు పాలయ్యారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే వారికి స్థలాలు కేటాయించి ఆదుకోవాలన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారులు డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, భూమేశ్, సురేవ్, నరేశ్, గణేశ్, మహేశ్, కిరణ్, తిరుపతయ్య, జ్యోతి, రమణ పాల్గొన్నారు.

సెప్టెంబర్‌లో క్రీడాపోటీలు

సిటీబ్యూరో, ఆగస్ట్ 28(నమస్తే తెలంగాణ) : గోల్కొండ ప్రభుత్వ పాఠశాలలో క్రీడాపోటీలు జరగనున్నట్లు డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ సీహెచ్ రమణరాజు తెలిపారు. బుధవారం 68వ గోల్కొండ మండల కబడ్డీ, ఖోఖో పోటీల షెడ్యూల్‌ను విడుదల చేశారు. రెడ్‌హిల్స్‌లోని జీహెచ్ఎంసీలో సెప్టెంబర్ 25 నుంచి 27 వరకు , సెప్టెంబర్ 4నుంచి 21లోపు అండర్ 14, అండర్ 17 క్రీడాపోటీలకు దరఖాస్తు చేసుకోవాలని మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ పి.హరికృష్ణ, సీనియర్ పీడీ బాల్‌రాజ్ తెలిపారు. కాగా ఈ సమావేశంలో మండల పరిధిలోని అన్ని పాఠశాలల పీడీలు, పీఈటీలు పాల్గొన్నారు.

హిమాయత్‌నగర్‌లో తస్వా షోరూం ప్రారంభం

సిటీబ్యూరో, ఆగస్టు 28 (నమస్తే తెలంగాణ): ప్రముఖ దుస్తుల విక్రయాల సంస్థ తస్వా హిమాయత్‌నగర్‌లో ఏర్పాటు చేసిన నూతన స్టోర్‌ను సినీ నటుడు నాగచైతన్య, తస్వా చీఫ్ డిజైన్ ఆఫీసర్, లెగసీ డిజైనర్ తరుణ్ తహిలియానీతో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగ చైతన్య మాట్లాడుతూ.. ఎన్నో సంప్రదాయాలకు కేంద్రమైన నగరంలో తస్వా షోరూమ్ ప్రారంభం కావడం ఫ్యాషన్ ప్రియులకు గమ్య స్థానంగా మారుతుందన్నారు. ఈ షోరూమ్‌లో పురుషుల వెడ్డింగ్‌కు సరిపోయే అత్యాధునిక డిజైన్లతో కూడిన వస్త్రాలు ఆకట్టుకునేలా ఉన్నాయని తెలిపారు. భారత దేశ కాస్మోపాలిటన్ నగరంగా మారిన హైదరాబాద్ ప్రజల అభిరుచులను ప్రతిబింబించేలా చాలా డిజైన్లు నిర్వాహకులు అందుబాటులోకి తీసుకువచ్చారని తెలిపారు.

విద్యార్థులు నిరంతరం శ్రమించాలి

గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని మల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల మెయిన్ క్యాంపస్‌లో బుధవారం ఇంజినీరింగ్ మొదటి ఏడాది విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ.. ఇంజినీరింగ్‌లో చేరిన మొదటి ఏడాది నుంచే విద్యార్థులు నిరంతరం శ్రమించాలన్నారు. నైపుణ్యాలను సముపార్జించే విద్యార్థులకు ఉపాధికి కొదువ ఉండదన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామస్వామి రెడ్డి, యాజమాన్య బోర్డు సభ్యురాలు శాలినీ రెడ్డి, స్కిల్ సొసైటీ సంస్థ మానవ వనరుల విభాగం సంచాలకుడు సీతారాం, డీన్‌లు ఉదయ భాస్కర్, డాక్టర్ మధుసూదన్ రెడ్డి, హెచ్‌ఓడీ, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు. – మేడ్చల్, ఆగస్టు 28

ఎస్ఎన్‌రెడ్డి భవన్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న కె.ధర్మేంద్ర

పెయిడ్ పార్కింగ్‌ను రద్దు చేయాలి

మెట్రో స్టేషన్ల వద్ద నేడు, రేపు సంతకాల సేకరణ

హిమాయత్‌నగర్, ఆగస్టు 28: మెట్రో రైల్వే స్టేషన్ల వద్ద పెయిడ్ పార్కింగ్‌ను అమలు చేసే ఆలోచనను ఎల్ అండ్ టీ సంస్థ ఉపసంహరించుకోవాలని యువజన సంఘాల నేతలు డిమాండ్ చేశారు. గురువారం నాగోల్‌లో, ఈ నెల 30న మియాపూర్ మెట్రో స్టేషన్ల వద్ద సంతకాల సేకరణ చేపట్టనున్నట్లు తెలిపారు. బుధవారం హిమాయత్‌నగర్‌లోని ఎస్ఎన్‌రెడ్డి భవన్‌లో యువజన సంఘాల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధర్మేంద్ర, రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షుడు ఎన్.శ్రీకాంత్, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోటా రమేశ్, కార్యదర్శి వెంకటేశ్, పీవైఎల్ రాష్ట్ర అధ్యక్షుడు కె.ఎస్.ప్రదీప్ మాట్లాడుతూ పార్కింగ్ చార్జీలు వసూలు చేయడం వల్ల సామాన్య ప్రయాణికుల పై మరింత ఆర్థిక భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎల్ అండ్ టీ సంస్థ పార్కింగ్ చార్జీలు వసూలు చేసే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, లేని పక్షంలో సెప్టెంబర్ 1న మెట్రో స్టేషన్ల వద్ద ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో పలు యువజన సంఘాల నేతలు మాజీద్ అలీఖాన్, కల్యాణ్, అనిల్ కుమార్,ఎం.రవి కుమార్, బీఎస్. కృష్ణ, మనోహర్,జావీద్,హమ్మీ పాల్గొన్నారు.

రోడ్ల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి: కలెక్టర్ గౌతమ్

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ గౌతమ్

మేడ్చల్ కలెక్టరేట్, ఆగస్టు 28 : రోడ్ల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రమాదాల నివారణకు ప్రణాళికలు రూపొందించాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం ట్రాఫిక్, మున్సిపాలిటీ, ఆర్‌అండ్‌బీ, ఎన్‌హెచ్ అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రోడ్లపై వర్షపునీరు నిలువకుండా చర్యలు, ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి నివారణకు ప్రణాళికలు రూపొందించాలని, రహదారుల వెంట వీధి దీపాలు ఏర్పాటు చేయాలని సూచించారు.రోడ్లపై అవసరమైన ప్రాంతాల్లో కల్వర్టులు నిర్మించాలని, రోడ్డు పక్కన ఉన్న నాలాలను క్లియర్ చేయాలని, రహదారి భద్రత అనే అంశాలపై పాఠశాలల్లో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాధికగుప్తా, అధికారులు పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న అస్కాని మారుతిసాగర్, శేఖర్ నగర

స్థానిక సంస్థల ఎన్నికల్లో సగరులకు సీట్లు కేటాయించాలి

ఖైరతాబాద్, ఆగస్టు 28 : త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని పార్టీలు సగరులకు అధిక సీట్లు కేటాయించాలని తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శేఖర్ నగర కోరారు. సెప్టెంబర్ 4న బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించనున్న తెలంగాణ సగరుల రాజకీయ చైతన్య సదస్సు పోస్టర్లను తెలంగాణ సగర ఆత్మగౌరవ భవన నిర్మాణ ట్రస్ట్ చైర్మన్ అస్కాని మారుతిసాగర్, తెలంగాణ సగర సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరక్క సత్యం సగరతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శేఖర్ నగర మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సగరులకు కొన్ని జీవోల ద్వారా న్యాయం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సగరులకు రాజకీయంగా అవకాశం కల్పించాలని, సగర ఫెడరేషన్‌ను కార్పొరేషన్‌గా మార్చి.. చైర్మన్‌తో పాటు డైరెక్టర్ పదవులను కేటాయించాలని కోరారు. కాంగ్రెస్ అధినాయకుడు రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం కామారెడ్డి బీసీ డిక్లరేషన్, స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్నారు. ఈ సమావేశంలో సంఘం ముఖ్య సలహాదారు ఆర్‌బీ ఆంజనేయులు, యాదాద్రి నగర భవన నిర్మాణ సంఘం అధ్యక్షుడు సత్యం, సురేశ్, జయమ్మ, ఆంజనేయులు పాల్గొన్నారు.



తన పుట్టినరోజు సందర్భంగా బుధవారం బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్‌ను కలిసి ఆశీర్వాదం తీసుకుంటున్న సీనియర్ విద్యార్థి ఉద్యమ నాయకుడు పల్లా ప్రవీణ్ రెడ్డి

'చెత్త పేరుకుపోతే.. డెంగ్యూ రాదా'

పారిశుధ్య విభాగం అధికారులపై మండిపడ్డ కలెక్టర్

ముషీరాబాద్, ఆగస్టు 28: చెత్త ఇట్లా పేరుకుపోతే.. డెంగ్యూ రాదా.. ఏం చేస్తున్నారు అని ఏఎంహెచ్‌వోను హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సర్కిల్ -15 డీఎంసీ ఖాదర్ మోహినుద్దీన్ ప్రశ్నించారు. పరిస్థితిలో మార్పు రావాలి, ఎక్కడా చెత్త పేరుకుపోవడానికి ఆస్కారం ఇవ్వద్దని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు. బుధవారం రాంనగర్ డివిజన్ ఎస్ఆర్‌టీ, ఆజామాబాద్‌లో పర్యటించిన కలెక్టర్ పారిశుధ్య సమస్యలపై ఆరా తీశారు. పారిశుధ్య సమస్యల పై నిర్లక్ష్యం వహిస్తే అధికారులు, సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డెంగ్యూ విస్తరిస్తున్న నేపథ్యంలో, దాని వ్యాప్తికి అడ్డుకట్ట వేయడానికి ఎంటమాలజీ, పారిశుధ్య విభాగాలు కలిసి కట్టుగా పని చేయాలన్నారు. పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా రోజు చెత్తను తొలగించాలని, బస్తీల్లో దోమల నివారణ మందు చల్లాలని సూచించారు.కార్యక్రమంలో డీఎంసీ ఖాదర్ మోహినుద్దీన్, ఇన్‌చార్జి ఏఎంహెచ్‌వో హేమలత, రాంనగర్ కార్పొరేటర్ రవిచారి పాల్గొన్నారు.

వ్యాధుల నివారణకు చర్యలు..

రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ కమిషనర్ ఆర్.వి.కర్ణన్

ఫీవర్ దవాఖానను సందర్శించిన రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ కమిషనర్ ఆర్.వి.కర్ణన్

అంబర్‌పేట, ఆగస్టు 28 : నల్లకుంటలోని ఫీవర్ దవాఖానకు వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నదని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ కమిషనర్ ఆర్.వి.కర్ణన్ అన్నారు. డెంగీ తదితర వ్యాధుల నివారణకు కూడా పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. బుధవారం ఆయన ఫీవర్ దవాఖానను సందర్శించారు. ఇన్‌పేషంట్లు ఉన్న వార్డుల్లోకి వెళ్లి పేషంట్ల వివరాలు, వారికి అందుతున్న చికిత్స పై ఆరా తీశారు. రోగులకు ఇచ్చే మందులను పరిశీలించి, వైరాలజీ ల్యాబ్‌తో పాటు ఇతర ల్యాబ్‌లను తనిఖీ చేశారు. వైరాలజీ ల్యాబ్ నిర్వాహకులను అభినందించారు. వివిధ టెస్టులు చేసే ఇతర ల్యాబ్‌లపై కమిషనర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ఫీవర్ దవాఖానలో రోగులకు ఉపయోగంగా ఉండేలా త్వరలో బ్లడ్ స్టోరేజీ యూనిట్‌ను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా డెంగీ, మలేరియా, డిప్తీరియా, చికన్‌గున్యా వంటి వైరల్ జ్వరాలను నివారించడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నదన్నారు. ఈ దవాఖానకు వస్తున్న రోగులకు మందులు, వైద్యులు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉన్నారని, డెంగీ కేసులు ఎక్కువగా రావడం లేదని, వైరల్ ఫీవర్ కేసులు అధికంగా ఉన్నాయని చెప్పారు. రోగులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని ఇన్‌చార్జి సూపరింటెండెంట్ డా.జయలక్ష్మిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా డీఎం అండ్‌హెచ్ఓ డా.వెంకటి, ఉస్మానియా మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ నరేందర్ పాల్గొన్నారు.

'గాంధీ'ని పరిశీలించిన వైద్య విధాన పరిషత్ కమిషనర్

బన్సీలాల్‌పేట్, ఆగస్టు 28 : తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ జే.అజయ్‌కుమార్ బుధవారం గాంధీ దవాఖానను సందర్శించారు. బయటి రోగుల విభాగం, అత్యవసర సేవల విభాగం, ఫార్మసీ, వార్డులలో ఆయన పర్యటించారు. గాంధీ దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ సీహెచ్.ఎన్.రాజకుమారి, ఆర్ఎంఓ డాక్టర్ శేషాద్రితో కలిసి ఆయన పలువురు రోగులతో మాట్లాడారు. వైద్యం అందుతున్న తీరు, మందుల అన్ని ఇస్తున్నారా ? వ్యాధి నిర్ధారణ పరీక్షలు, ఫలితాలు సకాలంలో చేస్తున్నారా అని అడిగారు. డాక్టర్లు రోజు వస్తున్నారా, సిబ్బంది ఎలా వ్యవహరిస్తున్నారు అని అడిగారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. డెంగీ, ఇతర విష జ్వరాల తీవ్రత గాంధీలో తక్కువగా ఉందని, మందుల కొరత లేదని, వైద్య సేవల్లో ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు చేపడుతున్నారన్నారు. గాంధీ దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ సీహెచ్.ఎన్.రాజకుమారి మాట్లాడుతూ.. ప్రస్తుతానికి 11 మంది డెంగీ జ్వర బాధితులకు వైద్యం అందిస్తున్నామని తెలిపారు.

గాంధీలో రోగులతో మాట్లాడుతున్న వైద్యవిధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్‌కుమార్

బుధవారం ఓపీకి వచ్చిన 85 మంది జ్వర బాధితుల రక్త నమూనాలను ల్యాబ్‌లో పరీక్షించగా 12 మందికి మాత్రమే పాజిటివ్ వచ్చిందన్నారు.

పారిశుధ్య నిర్వహణ మెరుగ్గా ఉండాలి

హైదరాబాద్ నగరాన్ని పారిశుధ్య నిర్వహణలో అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దాలని స్మార్ట్ సిటీస్ మేనేజ్‌మెంట్ డైరెక్టర్ సంజయ్ గుప్తా జీహెచ్ఎంసీ అధికారులకు సూచించారు. బుధవారం నగరంలో కేంద్ర ప్రభుత్వ హౌసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్ మంత్రిత్వ శాఖకు చెందిన ఢిల్లీ బృందాలు పర్యటించాయి. ఇందులో భాగంగా జూబ్లీహిల్స్ ప్రశాసన్‌నగర్‌లో జీహెచ్ఎంసీ 18వ సర్కిల్ అధికారులతో కలిసి ఇంటింటి చెత్త సేకరణపై క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా స్వచ్ఛ ఆటోల ద్వారా తడి, పొడి చెత్త సేకరణ పకడ్బందీగా చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో 18వ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ప్రశాంతి, ఏఎంఓహెచ్ డాక్టర్ భార్గవ్ నారాయణ, అధికారులు పాల్గొన్నారు. – జూబ్లీహిల్స్, ఆగస్టు 28

దివ్యయోగ మందిర్ ట్రస్ట్‌కు డ్యుయెల్ అక్రిడిటేషన్

సిటీబ్యూరో, ఆగస్టు 28 (నమస్తే తెలంగాణ) : న్యూఢిల్లీలోని కౌశల్ భవన్‌లో బుధవారం నేషనల్ కౌన్సిల్ ఫర్ ఒకేషనల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్(ఎన్‌సీవీఈటీ) ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో దివ్య యోగ మందిర్ ట్రస్ట్‌కు డ్యూయెల్ గుర్తింపు లభించినట్టు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. దీంతో ట్రస్టు నైపుణ్యం, అవార్డులను అందించే సంస్థగా అవతరించింది. ఈ సందర్భంగా దివ్య యోగ మందిర్ జనరల్ సెక్రటరీ ఆచార్య బాలకృష్ణ మాట్లాడుతూ.. ఈ గుర్తింపుతో నైపుణ్య అభివృద్ధిపై పతంజలి దృష్టి పెడుతుందన్నారు. అలాగే ఉపాధి కల్పనకు దోహదం చేస్తుందని వివరించారు. దేశ వ్యాప్తంగా పౌరులు 60కి పైగా ఉన్న ఒకేషనల్ ఎడ్యుకేషన్ కోర్సులతో ప్రయోజనాలు పొందుతారని పేర్కొన్నారు.



నేటి నుంచి నర్సరీ మేళా

నెక్లెస్ రోడ్డులో గురువారం నుంచి సెప్టెంబర్ 2 వరకు నిర్వహించే నర్సరీ మేళా బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న ఉద్యాన శాఖ డైరెక్టర్ యాస్మిన్ భాషా తదితరులు – సిటీబ్యూరో, ఆగస్టు 28 (నమస్తే తెలంగాణ)

విద్యుత్ ఉద్యమ అమర వీరులకు నివాళులు

హిమాయత్‌నగర్, ఆగస్టు 28: ప్రజా వ్యతిరేక పాలన సాగించే ఏ ప్రభుత్వమైనా ప్రజాగ్రహానికి గురికాక తప్పదని వామపక్ష పార్టీల నేతలు హెచ్చరించారు. బుధవారం బషీర్‌బాగ్‌లోని అమరుల స్థూపం వద్ద 2వేల సంవత్సరంలో జరిగిన విద్యుత్ ఉద్యమంలో అసువులు బాసిన రామకృష్ణ, విష్ణువర్ధన్, బాలస్వామి చిత్రపటాలకు వామపక్ష పార్టీల నేతలు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జాతీయ కౌన్సిల్ సభ్యుడు పల్లా వెంకట్‌రెడ్డి, సహాయ కార్యదర్శులు శ్రీనివాస్, ఎన్.బాలమల్లేశ్, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు డి.జి.నరసింహ, మాజీ ఎమ్మెల్యేలు జూలకంటి రంగారెడ్డి, గుమ్మడి నర్సయ్య, సీపీఐ(ఎంఎల్) రాష్ట్ర నేత గోవర్ధన్ , పీవోడబ్ల్యూ జాతీయ అధ్యక్షురాలు వి.సంధ్య, రాష్ట్ర అధ్యక్షురాలు జాన్సీ మాట్లాడారు. పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని శాంతియుతంగా ఆందోళన చేసిన ఉద్యమకారులపై ఆనాటి టీడీపీ ప్రభుత్వం గుర్రాలతో తొక్కించి, లాఠిచార్జీ చేసి బషీర్‌బాగ్‌ను రణరంగంగా మార్చిందని గుర్తు చేశారు. విద్యుత్ ఉద్యమం వల్లే తర్వాత జరిగిన ఎన్నికల్లో చంద్రబాబును ప్రజలు చిత్తు చిత్తుగా ఓడించారని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే ముఖ్యమని వారి ఆకాంక్షలకు అనుగుణంగా పాలన ఉంటేనే ఆ ప్రభుత్వం ప్రజా ఆమోదం పొందే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఈ.టీ.నరసింహా, నగర కార్యదర్శి ఎస్.ఛాయా దేవి, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కె.కాంతయ్య, ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహా, పలు సంఘాల నేతలు కె.ధర్మేంద్ర, ఎన్.శ్రీకాంత్, బి.కిషన్, రామాంజనేయులు, స్టాలిన్, యాదగిరి, భిక్షపతియాదవ్ పాల్గొన్నారు.

బషీర్‌బాగ్‌లోని విద్యుత్ అమరుల స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, వామపక్ష పార్టీల నాయకులు

12 ఏండ్ల బాలుడికి.. కిమ్స్‌లో అరుదైన శస్త్ర చికిత్స

మాదాపూర్, ఆగస్టు 28: మెదడులో ఇన్ఫెక్షన్ సమస్యతో బాధపడుతున్న బాలుడికి కిమ్స్ వైద్య సిబ్బంది చికిత్స చేసి ప్రాణం పోశారు. కిమ్స్ కడల్స్ పీడియాట్రిక్స్ విభాగం క్లినికల్ డైరెక్టర్, పీడియాట్రిక్ ఐసీయూ విభాగాధిపతి, డాక్టర్ పరాగ్ శంకర్ రావు డెకాటో చికిత్స వివరాలను వెల్లడించారు. ఛత్తీస్‌గఢ్ రాయ్‌పూర్‌కు చెందిన బాలుడి (12) కి అరుదైన ఇన్ఫెక్షన్ కారణంగా తీవ్రం జ్వరం, ఫిట్స్, మెదడులో ప్రెషర్ తగ్గిపోవడం లాంటి సమస్యలు తలెత్తి చివరకు తన సొంత తల్లిదండ్రులను గుర్తు పట్టకుండా మారిపోయాడు. దీంతో తల్లిదండ్రులు స్థానికంగా ఓ దవాఖానలో చేర్పించారు. పరిస్థితి విషమించడంతో సికింద్రాబాద్‌లోని కిమ్స్ కడల్స్ దవాఖానకు సమాచారం అందించారు. దీంతో కొండాపూర్‌కు చెందిన కిమ్స్ కడల్స్ వైద్య సిబ్బంది చార్టర్డ్ విమానంలో రాయ్‌పూర్‌కు వెళ్లి చూడగా బాబుకు ఫిట్స్ పెరగడం, బీపీ తగ్గిపోవడం, బాగా మత్తుగా ఉండిపోయి, ఊపిరి కూడా అందని పరిస్థితి ఉందని తెలిపారు. దీంతో బాబుకు వెంటిలేటర్ అమర్చి పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చామని చెప్పారు. మెదడులో ప్రెషర్, ఫిట్స్ సమస్యలు తగ్గించేందుకు మందులు వాడి విమానంలో ఐసీయూ కన్సల్టెంట్, డాక్టర్ తరుణ్ సహకారంతో నగరంలోని కొండాపూర్‌లోని కిమ్స్ దవాఖానకు తీసుకువచ్చామన్నారు. మధ్యలో మెదడుపై ప్రెషర్ పెరిగి ఫిట్స్ రాగా మందులతో నయం చేశామని చెప్పారు. చికిత్స తర్వాత తొమ్మిది రోజుల్లో బాబు పూర్తిగా కోలుకున్నాడని, డిశ్చార్జి చేసినట్లు కిమ్స్ వైద్యుడు పరాగ్ శంకర్ రావు